తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
26 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 52
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

- 61 నుంచి 17కు తగ్గిన టాప్ ర్యాంకర్ల సంఖ్య
- వెబ్‌సైట్‌లో ఫలితాలను విడుదలచేసిన ఎన్‌టిఎ

**తరంగాలు- న్యూఢిల్లీ,**
నీట్ యూజీ 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల కమిటీ తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్‌టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గింది. సవరించిన ఫలితాలను విద్యార్థులు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని

-మిగతా 2 లో

# ₹ 2.91 లక్షల కోట్లు





## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి


- గత ప్రభుత్వ విధ్వంసం నుంచి విజయతీరాలకు
- ఆర్థిక లోటు నుంచి కోలుకునే దిశగా అడుగులు
- వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు
- ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు
- ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లు
- రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు
- వ్యవసాయానికి రూ.72,659 కోట్లు
- ఉద్యానశాఖకు రూ.737కోట్లు
- పశుసంవర్ధశాఖకు రూ.1,980కోట్లు
- రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723కోట్లు
- గృహజ్యోతికి రూ.2,418కోట్లు
- ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3836కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.29,816 కోట్లు
- రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1,525 కోట్లు
- స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 2,736 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.33,124కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,056కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.3,003కోట్లు
- బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు
- వైద్య, ఆరోగ్యం రూ. 11,468 కోట్లు
- ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు
- అడవులు, పర్యావరణం రూ.1,064 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 2,762 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- నీటిపారుదల రంగానికి రూ.22,301 కోట్లు
- విద్యకు రూ.21,292 కోట్లు
- హోంశాఖకు రూ.9,564కోట్లు
- రోడ్లు, భవనాల శాఖకు రూ.5,790 కోట్లు



**తరంగాలు- హైదరాబాద్,**
అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి

-మిగతా 2 లో

## ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్



- కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దుష్ట విధానం లేదు
- బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు
- వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై అస్పష్టత
- ఓటమి తరవాత తొలిసారి అసెంబ్లీకి హాజరు
- మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ విమర్శలు

**తరంగాలు- హైదరాబాద్,**
తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను

-మిగతా 2 లో



## విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

-మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి
-పలు మార్గాల్లో మెట్రో విస్తరణకు నిధులు
-మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో మార్పు

**హైదరాబాద్,**
విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌ను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నగర

-మిగతా 2 లో




## ఆరు గ్యారెంటీలకు పెద్దపీట

- ఉచితబస్సు, గ్యాస్, విద్యుత్ పథకాలకు నిధులు
- మహాలక్ష్మి పథకంతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు
- ఆర్టీసి ఉచిత బస్సుకు రూ.200 కోట్లు
- గ్యాస్ సిలిండర్ల కోసం రూ.723 కోట్లు

**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన

-మిగతా 2 లో




## డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం
హోంశాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయింపు

**తరంగాలు-హైదరాబాద్,** రాజధాని హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పేట్రేగిపోతున్న గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అధికారంలోకి

-మిగతా 2 లో

## ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం

చిన్న ఘటనను భూతద్దంలో చూపి చిన్నచూపు
పంపింగ్ చేసి వెంటనే ప్రాజెక్టులను నింపాలి
కాళేశ్వరం చేరుకున్న బిఆర్ఎస్ బృందం
ప్రభుత్వ తీరును ఎండగడతామన్న కెటిఆర్



**తరంగాలు-కరీంనగర్,**
ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో కాంగ్రెస్ నేతలు చూపుతున్నారని విమర్శించారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు

-మిగతా 2 లో

# సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

(మొదటి తరువాయి)

ఎంపిక చేసినా... మార్కులిచ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందించాలని ఐఐటీ-ఢిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని... ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణుల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాంతో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మారింది. తాజాగా ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించగా.. సుమారు 4.2లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులు కోల్పోయారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు.. 720కి 720 స్కోరు సాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు. వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

# డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

(మొదటి తరువాయి)

వచ్చినప్పటి నుంచి డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇటీవల సినీ పరిశ్రమకు కూడా కీలక సూచనలు సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా బడ్జెట్ లోనూ దీన్ని ప్రధానంగా ప్రస్తావించారు. యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల కట్టడి, శాంతి భద్రతల కోసం హోం శాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయించింది. మాదక ద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరం. యువత దీని బారినపడితే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఈ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రవాణా, వినియోగం చేస్తూ పట్టుబడితే వారిని ఉపేక్షించొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. తెలంగాణ మాదకద్రవ్య నిరోధక సంస్థకు తగిన సౌకర్యాలు కల్పించి దాన్ని బలోపేతం చేశాం. విద్యాసంస్థల్లో వీటి కట్టడికి యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నియమించాం. మాదక ద్రవ్యాల వల్ల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖుల సహకారం తీసుకుంటున్నాం. వీటికి సంబంధించిన కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాం అని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. మరోవైపు నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ విషయాన్ని కూడా మంత్రి భట్టి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో అవసరం. అభద్రతా వాతావరణంలో పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించవు. ఈ మధ్య వైట్ కాలర్, సైబర్ నేరాలు పోలీసు వ్యవస్థకు సవాల్‌గా మారుతున్నాయి. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ విభాగానికి అవసరమైన వాహనాలు అందించాం. ఆధునిక నేర పరిశోధనలో పోలీసులకు శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేసే అవకాశం కల్పించాం. ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు చేసేలా వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణా తరగతులు నిర్వహించాం అని మంత్రి భట్టి వివరించారు.

# ఆరు గ్యారెంటీలకు పెద్దపీట

(మొదటి తరువాయి)

మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు‘ అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

# 2.91 లక్షల కోట్లు

(మొదటి తరువాయి)

సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్నిరంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెట్టారు. రూ.2,91,159కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా చెప్పారు. పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26.216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్‌ను తిరిగి ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికే సింహభాగం ప్రకటించారు. రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ చరిత్రలో వ్యవసాయరంగానికి ఇది ఒక మైలురాయి అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని, బడ్జెట్‌అంటే.. కేవలం అంకెల సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా అంటూ ప్రకటించారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వేలు అందించే బృహత్తర కార్యక్రమం చేపడతాం అని అన్నారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. ఆయిల్‌పామ్ రైతులకు అవసరమైన సాయం అందిస్తాం. 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగ్గా.. 23,131 ఎకరాలకు అనుమతులిచ్చాం‘ అని భట్టి విక్రమార్క చెప్పారు.

# ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్

(మొదటి తరువాయి)

వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు‘ అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

(మొదటి తరువాయి)

అభివృద్ధికి భారీగా రూ.10వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రూ.1,525 కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్నవారికి కార్యాలయాలకు దగ్గరగా, శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణాన్ని నగరం చుట్టూ ప్రోత్సహిస్తాం. ఈ టౌన్‌షిప్ లలో సరసమైన ధరల్లో పేద, మధ్యతరగతి వారికి అనుకూలమైన నివాసగృహాల నిర్మాణాలను అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉంది. వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతో పాటు నగరంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ప్రభుత్వం 78.4 కి.మీ. పొడవున్న 5 అదనపు కారిడార్లను రూ.24,042 కోట్లతో అభివృద్ధి పరుస్తుంది. ఇందులోభాగంగా మెట్రో రైలును పాతనగరానికి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ప్రస్తుతమున్న కారిడార్లను నాగోలు నుంచి ఎల్.బి.నగర్ వరకు విస్తరిస్తాం. నాగోలు, ఎల్.బి నగర్, చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ ఛేంజ్ స్టేషన్లగా అభివృద్ధి చేస్తాం. మియాపూర్ నుంచి పటాన్ చెరువుకు, ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలని కూడా ప్రణాళిక సిద్ధం చేశాం. హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తాం. ఔటర్ రింగు రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తాం. ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి. పట్టణ విపత్తులను నివారించడానికి, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యత హైదరాబాద్ విపత్తు నివారణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీ. పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం. నదీ తీర ప్రాంతంలో కొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు, పాత హెరిటేజ్ ప్రాంతాలకు కొత్త సొబగులు అద్దుతామని అన్నారు. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులో రిక్రియేషన్ జోన్‌లు, పాదచారుల జోన్‌లు, పీపుల్స్ ప్లాజాలు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు,

# ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం

(మొదటి తరువాయి)

ఉన్నా డ్యాంల పరిశీలన చేస్తున్నామని వివరించారు. రైతులు ఆందోళన చెందితే ఇంకా ఎందుకు పంపింగ్ చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద పంపులు ఆన్ చేస్తే అన్ని ప్రాజెక్టులు నీటితో నింపవచ్చని అన్నారు. మేడిగడ్డ కొట్టుకు పోతుందని చేసిన ప్రచారం వట్టిదేనని తేల్చిచెప్పారు. శాసనసభ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. రేపు కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వారు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా రిజర్వాయర్ సందర్శించారు. శుక్రవారం 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీలను వారు సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. ప్రతినీటి బొట్టును ఒడిసిపెట్టాలన్న సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లెవల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు. కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించేందుకు బయల్దేరిన బీఆర్ఎస్ నేతల బృందం కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్‌ను పరిశీలించింది. కాళేశ్వరం ప్రాజెక్టు సాయంతో పంజాబ్‌ను తలదన్నేలా తెలంగాణ ధాన్యం పండించిందని కేటీఆర్ గుర్తుచేశారు. చిన్న పొరపాటును పట్టుకుని నానాయాగీ చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును వృథా ప్రయత్నంగా చూపించే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 45 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు చెబుతున్నారని అన్నారు. కాబట్టి నీళ్లు వృథా పోకుండా వెంటనే రిజర్వాయర్లను నింపాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతో కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందకు వృథాగా పోతుందని ఇంజనీర్లు చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. పంపింగ్ చేసే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వం చేయడం లేదని.. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఎనిమిది నెలలుగా ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. రాజకీయ కక్షలు పెట్టుకుని రైతులను ఆగం చేయవద్దని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో రైతులకు మోసం

**-వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలి**

**-రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
2024- 25 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబట్టేందుకు పూనుకుందని రైతు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్ను సవరించాలని వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం జఫర్గడ్ మండలం మండలం సాగరం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు పిన్నింటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో వ్యవసాయ రంగం, ఎరువులు సబ్సిడీ, ఫసల్ బీమా, ఉపాధి హామీ పథకం నిధులు తగ్గించడం దారుణం అన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చనందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని అన్నారు. పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకుందని, 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారని కానీ, స్వామినాథ్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదన్నారు. రుణమాఫీ ప్రస్తావన తీసుకురాలేదని, సహకార రంగాన్ని కూడా బడా కార్పొరేట్ల కట్టబెట్టేందుకు పూనుకుందని. ఆహార సబ్సిడీ గానే, వడ్డీ మావి పథకానికి గాని, వ్యవసాయ పరిశోధనలకు గాని, పెరిగిన బడ్జెట్ కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదన్నారు. వడ్డీ మాఫీ పథకానికి 2022- 23 సంవత్సరంలో 23 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు 22,600 కోట్లు మాత్రమే కేటాయించిందని, పంటలు బీమా పథకంలో కూడా నిధుల కొరత పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని కూడా కంపెనీల కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణ నుంచి ఎన్నికైన ఎనిమిది మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పిన్నింటి సమ్మయ్య , నల్లబెట్ల బెట్ల కుమారు, పార్టీ మండల కమిటీ సభ్యులుపెరబోయిన నాగరాజు, కత్తుల ఐలయ్య, కాడబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మాతృమూర్తికి నివాళులర్పించిన మోకుదెబ్బ నాయకులు



**తరంగాలు/ఖానాపురం:**
మండలంలోని అశోక నగరం గ్రామం లో ఉదయాక్షరం రిపోర్టర్, మోకుదెబ్బ డివిజన్ నాయకులు కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్ మాతృమూర్తి కమలమ్మ దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కమలమ్మ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జునూరి నరేష్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, కొండి రాము గౌడ్, బోడిగే నవీన్ గౌడ్, బండి రామ్ గౌడ్,అలాగే జర్నలిస్ట్ లు పోడేటి అశోక్, పిట్టల కుమార్, ఇబ్రహీం,కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
రాష్ట్ర బడ్జెట్ లో హనుమకొండ జిల్లాకు నిధులు కేటాయించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హనుమకొండ అదాలత్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను బీజేపీ హనుమకొండ జిల్లా నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్.పి.జయంత్ లాల్, జిల్లా నాయకులు వలబోజు శ్రీనివాస్, గై సారంగపాణి, రవీందర్ రెడ్డి,అరణ్య రెడ్డి, శ్రీనివాస్, రాజ్ కుమార్, రాజు, శివ, డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, గంధసిరి శ్రీకాంత్, కల్లూరి కళ్యాణ్, రేణుకుంట్ల కళ్యాణ్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఒక చీకటి బడ్జెట్

**-వికసిత్ భారత్ కాదు వివక్ష భారత్**

**-ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాష్ట్ర బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రులు విఫలం**

**-కిషన్‌రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎంపీలకు తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదు.**

**-తెలంగాణ బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలి.**

**-తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తాం**

**-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఒక చీకటి బడ్జెట్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గురువారం ఢిల్లీ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడారు..వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా బడ్జెట్ పెడుతున్నామని చెప్పిన కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతూ, కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. భారతదేశమంటే ఆంధ్రప్రదేశ్ బీహార్లే కాదని అన్నారు. ఈ రెండు రాష్ట్రాల అభివృద్ధి చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందా అని సూటిగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజల ఆశలపై నరేంద్ర మోడీ నీళ్లు చల్లారని మండిపడ్డారు.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదని, గిరిజన యూనివర్సిటీకి కేటాయింపులు లేవని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల కోసం ప్రవేశపెట్టినట్లుగా బడ్జెట్ ఉందని, ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు పలికిన రెండు రాష్ట్రాలకే అధిక మొత్తంలో కేటాయింపులు ఉన్నాయని వెల్లడించారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం, మరియు వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. దేశంలో రెండో కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారక్క జాతరకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న బీజేపీ రాష్ట్ర ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు విఫలమయ్యారని అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎంపీలకు తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రనికి నిధులు తెచ్చే బాధ్యత వారిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన కాంగ్రెస్ ఎంపీలందరం కొట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులకు మొండిచేయి చూపించారన్నారు. తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు, హైదరాబాద్ - భూపాలపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ఊసే లేదన్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరగలేదని చెబుతూన్న కేంద్ర బీజేపీ లక్ష ఉన్న సింగరేణి ఉద్యోగాలు50 వేలకు ఎలా పడిపోయాయో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగాల కల్పనపై కేంద్రం స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసుకుంటూ వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గొప్పగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నప్పటికీ కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉద్యమిస్తామని, తెలంగాణకు జరిగిన అన్యాయంపై మంత్రులకు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగిస్తామని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.

## రుణాలు, డిపాజిట్ల పై సమీక్ష

**-అధికారులతో చర్చించిన టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ :**
వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన వరంగల్ డిసిసి బ్యాంక్ (ఎల్ పి ఎం సి)లోన్ పాలసీ మేకింగ్ కమిటీ, (డి ఎల్ ఎం ఆర్ సి) డిస్టిక్ లెవెల్ మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లోన్ పాలసీ మార్గదర్శకాలపై,విద్య రుణాలు,దీర్ఘకాలిక రుణాలు,డిపాజిట్స్ పై రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వేంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు జగన్ మోహన్,చాపల యాదగిరి,మురళీ, డిసిఓ నాగేశ్వర రావు,సీఈఓ వజీర్ సుల్తాన్,జిఎం ఉషా శ్రీ, టి ఎస్ సి ఏ బి నోడల్ ఆఫీసర్ లత,నాబార్డ్ డి డి ఎం చంద్ర శేఖర్,బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షా సప్తాహ్ సాంస్కృతిక సంబరాలు



**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:**
జఫర్గడ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన సాహిత్య సాంస్కృతిక క్లబ్ (సమూహము) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శిక్షా సప్తాహ్ (విద్యావారం)సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమం ఇన్చార్జ్ కందగట్ల గణేష్ తో ప్రారంభమైన సాహిత్య సాంస్కృతిక క్లబ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ మహేందర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపల్ డి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ శిక్షా సప్తాహ్ కార్యక్రమ ఉద్దేశ లక్ష్యాలు వివరిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం విద్యాశాఖ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాటలు పాడి అలరించిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ కి ఘన సన్మానం




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట పశు వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నా డాక్టర్ యాకూబ్ రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం స్థానిక వైద్యశాలలో సంచార పశు వైద్యశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాకూబ్ రెడ్డి సేవలు మరువలేనివని,ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సాహిత్య, కుమార్, హెల్పర్ భూక్యా వీరన్న, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ ప్రతులను అందజేసిన కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అందజేసారు. బడ్జెట్ ప్రవేశపెడుతున్న డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి, స్పీకర్ గడ్డం ప్రసాద్ ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కేజీబీవీలో గ్రంథాలయ ప్రారంభోత్సవం

**-పాల్గొన్న బాలికల శిశు అభివృద్ధి అధికారిణి రాధ**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆత్మకూరు కస్తూరుబా గాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పఢావో కార్యకలాపాలలో బాగంగా బాలికల శిశు అభివృద్ధి అధికారిణి రాధచే గ్రంథాలయ ప్రార0భోత్సవం జరిగినది. ఇందులో బాగంగా శిశు అభివృద్ధి అధికారి రాధ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందు వుండాలని చదువుకొని ఒక లక్ష్యముని చేరుకోవాలి అలాగే ఆడపిల్ల రక్షణగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష , భార్గవి , మనీషా, ప్రత్యేక అధికారిణి పద్మ, పాఠశాల సిబ్బంది,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కకాటుకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్న క్రీయాన్ష్


**-త్వరగా కోలుకోవాలని అకాంక్షించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వీ మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్ కొడుకు క్రీయాన్ష్ ని నాలుగు రోజుల క్రితం కుక్క కాటుకు గురైన విషయం తెలుసుకొని బోడుప్పల్ జేపీ హాస్పిటల్ కి ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి గురువారం రోజు హాస్పిటల్ కి వచ్చి చూసి క్రీయాన్ష్ గురించి డాక్టర్ని అడిగి తెలుసుకువడం జరిగింది.క్రీయాన్ష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కేటీఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు పుష్పాల సిద్దు ముదిరాజ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోటికి వచ్చినట్టు తాజా మాజీ మంత్రి మరియు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పై అనుచిత వాక్యలు చేయడం సరికాదు, మరియు ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పైన తప్పుడు మాటలు ఆరోపణలు చేస్తే సహించబొమని రాజాపేట బిఆర్ఎస్ మండల యువజన నాయకులు పుష్పాల సిద్దు ముదిరాజ్ మండిపడ్డారు.

# బిజెపి కార్యవర్గ సమావేశం

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట నియోజకవర్గం భట్టుపల్లిలోని ఏజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45,46,64 వ డివిజన్ల బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండెటి శ్రీధర్, వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, కాజీపేట దర్గా పిఎసిఎస్ చైర్మన్ ఉకంటి వనం రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేందర్, 45 వ డివిజన్ అధ్యక్షులు చేన్నపోయిన శివ, 64 వ డివిజన్ అధ్యక్షులు దువ్వ నవీన్, కంకణాల సంపత్ రెడ్డీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి






**-విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు**
**-భీమారం జంక్షన్ లో భారీ రాస్తారోకో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం**
**-విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపు**
**-ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్**

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి అరకోర కేటాయింపులు కేటాయించి మొండి చేయి చూపించాయని, విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెపేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపని, కేంద్ర బడ్జెట్ మొత్తం రూ.48,20,512 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.1,25,638 లక్షల కోట్లు మాత్రమేనని, గత సంవత్సరం 2.67శాతం కాగా అది ఈ బడ్జెట్లో 2.6శాతానికి తగ్గిందని, రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.2,91,159 కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.21,292 కోట్లు, 7.3% మాత్రమేనని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ విమర్శించారు.గురువారం నాడు హనుమకొండ భీమారం జంక్షన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో రహదారిపై గంట పైగా భారీ రాస్తారోకో చేసి అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నద్దునూరి అశోక్ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో కనీసం10 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో కనీసం 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా బడ్జెట్లో విద్యారంగం వాటా ఏ ఏటికాయేడు కుందించుకుపోతూ కేంద్ర బడ్జెట్ లో 2.6శాతం కు, రాష్ట్ర బడ్జెట్ లో 7.3శాతం కు తగ్గడం కేంద్రానికి, రాష్ట్రానికి విద్యారంగం పట్ల ఉన్న వివక్షకు అద్దం పడుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రధానంగా పాఠశాల విద్యకు రూ.71,508.93 కోట్లు కేటాయించగా, ఉన్నత విద్యారంగానికి రూ.53,196.28 కోట్లు కేటాయించారని, రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి రూ.21,292 మాత్రమే కేటాయించారని అన్నారు. ఈ నిధులు విద్యా వ్యవస్థకు ఏ మాత్రం సమంజసం కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యావ్యవస్థపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లు కేవలం అంకెల గారడీగా ఉందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో యూజీసీకి భారీగా నిధులను తగ్గించిందని, నూతన విద్యా విధానంతో దేశంలో నూతన ఒరవడిని సృష్టిస్తామని చెప్పిన నరేంద్ర మోదీ ఈ కేటాయింపులు ఏమాత్రం నూతన విద్యా విధానం సాధించే దిశగా లేదని, కొత్తగా విద్యాసంస్థల కేటాయింపులు లేవని, యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కేటాయింపులు ఇవ్వలేదని, విద్యార్థుల ఫెలోషిప్, స్కాలర్షిప్ ల పెంపు లేదని, విద్యారంగం స్టేషనరీ, ఇతర కొన్నిటి వాటిపై ఉన్న జీఎస్టీ ఎత్తి వేయలేదని అన్నారు. మోదీ ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుందని, ఈ బడ్జెట్ నిధులతో భారత దేశం ఇతర దేశాలతో ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు, కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు ప్రకటన లేదని ఏపీ కి విభజన హామీ చట్టాల అమలు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన కేంద్రం తెలంగాణ పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. మోడీ తన ప్రధాని పదవి కాపాడుకోవడం కోసం చంద్రబాబు, నితీష్ కుమార్ లకి నిధులు కేటాయించారని, తెలంగాణ నుండి 8 మంది బిజెపి ఎంపీ లల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు, 6 మంది ఎంపీలు ఉండి ఏం లాభమని, కేంద్రం తెలంగాణకి అన్యాయం చేయడమంటే రాష్ట్ర బీజేపీ ఎంపీల చేతగాని తనమని వెంటనే వారు ఎంపీ, కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలని, అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు 7.3శాతం కేటాయించిందని, ఇదివరకే రాష్ట్రంలో 8 వేయిలకు పైగా పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజ్ రియాంబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, ఈ విద్యారంగ నిధులతో ప్రభుత్వ విద్య సక్రమంగా కొనసాగడం కష్టమేనని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లల్లో నిధులు కేటాయింపు భవిష్యత్ విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ శక్తుల చేతిలో విద్యారంగాన్ని పెట్టే కుట్రలో భాగంగా ఉందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి సరైన నిధులు కేటాయించకపోవడమంటే ప్రభుత్వ విద్యావ్యవస్థపై పాలకులు సవతి తల్లి ప్రేమను చూపడమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలోని పాఠశాల, ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విస్మరించాయని, రాష్ట్రంలో బిజెపి ఎంపీ, కేంద్ర మంత్రులను, రాష్టంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవిశ్రాంత పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మోరపాక రాజు, మాలోత్ రాజు నాయక్, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మాదకద్రవ్యాలుపై అవగాహన

**-బిసి హాస్టల్ లో విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న ఎస్సై కృష్ణయ్య**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిసి హాస్టల్ లోని విద్యార్థులకు గురువారం రోజు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై ఎస్ కృష్ణయ్య. వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల చదువులకు అడ్డంకిగా మారిందిని వీటికి దూరంగా ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు మూడనమ్మకాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. ద్వీచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హాస్టల్ వార్డెన్, పోలీసు సిబ్బంది, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కరపత్ర ఆవిష్కరణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కరపత్రం గురువారం రోజు ఎంఆర్పీఎస్ నాయకులు ఆవిష్కరణ చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహా ధర్నాకు ఎంఆర్పీఎస్ నాయకులు, సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్లాలని అన్నారు.

# లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో అన్నదానం

**-బొట్టు సాయి తరుణ్ జయంతి సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 322వ రోజు అన్నదాన కార్యక్రమం**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా,గీసుగొండ మండలం, మొగిలిచర్ల గ్రామానికి చెందిన బొట్టు నాగరాజు-వాణి దంపతుల కుమారుడు బొట్టు సాయి తరుణ్ జయంతి సందర్భంగా బొట్టు నాగరాజు - వాణి దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 322వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొట్టు నాగరాజు -వాణి,బొట్టు వెంకటేశ్వర్లు,బొట్టు సురేందర్ వారి కుటుంబ సభ్యులు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్, సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఇందిరమ్మ రాజ్యంలో రైతన్నకు భరోసా

**-రైతాంగం హక్కులను కాలరాసిన చరిత్ర బిఆర్ఎస్ ది**
**-బిజెపికి మా ప్రభుత్వం పై విమర్శలు చేసే నైతిక హక్కు లేదు**
**-రైతులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శం రేవంత్ రెడ్డి ప్రభుత్వం**
**-ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** రైతులకు అండగా నిలబడే బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర రైతాంగం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించారు. తెలంగాణ బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో దేశానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.గతంలో కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో బి.ఆర్. ఎస్. ప్రభుత్వాలు పదేళ్లు ృ గా రైతులను ఏ విదంగా మోసం చేసాయో తెలిసిందేనన్నారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలు,గిట్టుబాటు ధర కల్పించకుండా డిల్లీ రైతు పోరాటం లో 700 మంది రైతాంగం మృతికి కారణం అయినా బిజెపి కి మా ప్రభుత్వం పై విమర్శలు చేసే నైతిక విలువలు లేవన్నారు.పదేళ్లు ప్రభుత్వం నడిపిన కేసీఆర్ ధరణి వంటి వాటితో రైతాంగం హక్కులను కాలరాసిన చరిత్ర బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అన్నారు. లక్ష రుణమాఫీ మాటలకే పరిమితం అయినా కెసిఆర్,కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కడం వారికే చెల్లిందన్నారు.ఈ బడ్జెట్ లో ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం అంటే ఇందిరమ్మ రాజ్యం లోనే రైతు కు భరోసా అని మరోసారి నిరూపితమైందన్నారు.అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ. 72 వేల 659 కోట్లు కేటాయించడం పాటు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీని చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేసిన విషయం కనుల ముందు ఉందన్నారు.పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మాది చేతల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు.అదేవిధంగా రైతులకు రైతు భరోసా,ఇంకా రైతు బీమ, పంట నష్ట పరిహారం కూడా ఉంటుంది.అందుకే వ్యవసాయానికి భారీగా నిధులు కేటాయించి చిత్తశుద్ధిని నిలుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి..మంత్రి వర్గం కు తెలంగాణ ప్రజలు,రైతాంగం ఆశీర్వదించాలన్నారు.

# సెర్ప్ సిసి రవికి కన్నీటి వీడ్కోలు





**-రవి కుటుంబ సభ్యులను ఓదార్చిన డిఆర్డిఏ పిడి**
**-భారీగా తరలివచ్చిన సెర్ప్ ఉద్యోగులు,మహిళలు**

**తరంగాలు/నల్లబెల్లి:** మండలంలోని మేడపెల్లి గ్రామానికి చెందిన వీలసాగరపు రవి అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. రవి మృతి సమాచారం అందుకున్న డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్ట్ అధికారి కౌసల్య దేవి ఏపిడి రేణుక దేవితో కలిసి మేడపల్లి చేరుకొని రవి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మృతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా రవి మృతి సమాచారం అందుకున్న జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా బృందాల సభ్యులు భారీగా తరలి రావడంతో మేడేపల్లి శోకసముద్రంగా మారింది. రవి అంతిమయాత్రలో జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గుండేటి కుమారస్వామి గోలి కొమురయ్య, గడ్డి అశోక్, సురేష్,సుధాకర్, ఏకాంబరం, శోభ, కిరణ్ ,సింగార బాబు, రాజయ్య, శోభా, శారద ,పద్మ ,కరుణ, జిల్లాలోని ఏపీఎంలు, సీసీలు, వివో ఏలు, మండలంలోని వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, మహిళలు, భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.



# బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియా సమావేశం





**-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రాజును చేయడమే బడ్జెట్ లక్ష్యం. ఇది రైతు బడ్జెట్.కేసీఆర్ మీడియా పాయింట్ కు వచ్చి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ బడ్జెట్ పైన అసెంబ్లీలో చర్చకు రావాలి.కేసీఆర్ జైలు ఊసలు లెక్క పెట్టాల్సి వస్తుంది.కేసీఆర్ అవినీతిని కక్కిస్తాం.గవర్నర్ వ్యవస్థకు, అసెంబ్లీకి కేసీఆర్ ఏ మాత్రం మర్యాద ఇవ్వలేదన్నారు. వ్యవసాయ రంగానికి 71 వేల కోట్లు కేటాయించాం.రైతు రుణమాఫీకి మా ప్రభుత్వం 31 వేల కోట్లు కేటాయించింది. కేసీఆర్ ప్రభుత్వంలో గొర్రెల స్కాం జరిగింది.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇస్తే ఓర్వ లేకపోతున్నారు.కేసీఆర్ చిల్లర మల్లర వ్యాఖ్యానాలు ఆపాలన్నారు. రైతుల ప్రయోజనాల కోసం బడ్జెట్ లో ఏకంగా 71 వేల కోట్లు కేటాయించామన్నారు. అన్నదాతలకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా బడ్జెట్ ఉందన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మా ముఖ్యమంత్రి బడ్జెట్ రూపకల్పన చేయించారన్నారు. కేసీఆర్ కు రాజ్యాంగం పైన ఏ మాత్రం నమ్మకం లేదని.ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలు మా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ దిశగా బడ్జెట్ లో నిధులు కేటాయించామన్నారు.ఆర్టీసీ బస్సులో మహిళలు ఎలా ఉచితంగాప్రయాణిస్తున్నారో కేసీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేకపోతే కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.?బీజేపీతో కేసీఆర్ లాలూచీ తనం మరో సారి బయటపడిందన్నారు. మా రేవంత్ రెడ్డి గారి దెబ్బకు కేసీఆర్ మీడియా పాయింట్ కు రావాల్సి వచ్చిందన్నారు. మీడియా పాయింట్ కు వచ్చి మాట్లాడాల్సిన పరిస్థితి వస్తుందని కేసీఆర్ కలలో కూడా ఊహించి ఉండడని.కేసీఆర్ తన వైఖరి మార్చుకోకపోతే ఈ సారి మీడియా పాయింట్ కు కూడా కేసీఆర్ రాలేరని అన్నారు.

## బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన దయ్యాల రాజు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామానికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ని గురువారం రోజు తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు , ఉపసర్పంచ్ మారూపాక అంజయ్య ,వార్డ్ మెంబర్ మల్లెల ప్రవీణ్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శనివారం నవీన్, వాటర్ మెన్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పోన్నగానీ సత్తిష్ శాలువాతో సన్మానించారు.

## వాహనాలని తనిఖీ

**-పాల్గొన్న ఎస్సై కృష్ణయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రాత్రి మోత్కూర్ రాయిగిరి మెయిన్ రోడ్డుపై ఆత్మకూరు వద్ద స్థానిక ఎస్సై ఎస్ కృష్ణయ్య వాహనాలను తనిఖీ చేశారు. వీరితోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొరటికల్ జిపఉపాలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం

**-వివిధ పండుగలు, జాతీయ దినోత్సవాలపై విద్యార్థులలో అవగాహన**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు జాతీయ సమైక్యత అంశంలో విద్యార్థులు దేశంలో జరిగే వివిధ పండుగలు, జాతీయ దినోత్సవముల ప్రత్యేకతను తెలుసుకొనుటకు గాను శిక్షా సప్తాహ్ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న , ఉపాధ్యాయులు స్వామి , రవి , వరప్రసాద్ , శ్రీనివాసచారి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జన రంజకమైన బడ్జెట్

**-మంత్రి బట్టి విక్రమార్క, సీఎం రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన**
**-టిపిసిసి గీతా సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్" 2024-25 జన రంజకమైన ప్రజా బడ్జెట్ "అని టిపిసిసి గీతా సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కొనియాడారు. బడ్జెట్లో అభివృద్ధి ,సంక్షేమ రంగాలకు సమ ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్ను ప్రవేశపెట్టిన తీరు అభినందనీయమన్నారు. వ్యవసాయం ,సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీలకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత నివ్వడం శుభసూచకం అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించడం హర్షనీయమన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ గా 500 చెల్లించడం మంచి నిర్ణయం అన్నారు. జనరంజకమైన ప్రజా బడ్జెట్ 2024-25 ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టికి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గురువారం ప్రవేశపెట్టిన 2024-25వార్షిక బడ్జెట్ లో 72,659 కోట్లు రూపాయలు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తు అన్నదాతలకు అలంబనగా నిలుస్తు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ గా ప్రవేశపెట్టినందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ని హైదరాబాద్ ప్రజా భవన్ లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,హాస్తకళ కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమంలో

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్




**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన భారత సైనికులకు నివాళులర్పిస్తూ వరంగల్ చౌరస్తా వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమంలో బిజెపి నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ , బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి,కాసు శిల్ప, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యదర్శి గడల కుమార్, సుమన్ కత్రి, కిసాన్ మోర్చా నాయకులు సాంబయ్య యాదవ్, ఎస్సీ మోర్చా నాయకులు మాదాసిరాజు, బీజేపి నాయకులు చిలువేరు రాజేందర్, కూచన క్రాంతి కుమార్, మండల,డివిజన్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు వచ్చే వరకు దాడులు నిర్వహిస్తూనే ఉంటాం

### -జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్ ఐపిఎస్



**తరంగాలు న్యూస్ - మహబూబాబాద్** మహబూబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారు జామునండి గుడుంబా స్థావరాలపై పోలీస్ అధికారులు సిబ్బంది దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ సమూలంగా అణిచివేయడమే ధ్యేయంగా మహబూబాబాద్ జిల్లా పోలీసులు పనిచేస్తారని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాద్ కేకన్ ఐపీఎస్

## కొమురయ్య పార్థివ దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి



**ప్రతినిధి/రాయపర్తి:తరంగాలు** రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెరల కొమురయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్థులు తప్పు చేయాలంటే భయపడాలి






**-ప్రజలలో ధైర్యం నింపాలి, నమ్మకాన్ని పెంచాలి**
**ఈ ఆరు నెలలో 146 కన్విక్షన్స్ రావడం అభినందనీయం**
**-నేరస్తులకు శిక్షలు పడటం లో కోర్ట్ డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం.**
**-ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**
**-కోర్ట్ లో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలి.**
**-నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలి.**

**తరంగాలు న్యూస్ -మహబూబాబాద్** కోర్ట్ లో చార్జి షీట్ వేసిన ప్రతి కంటేస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, ఎస్సై ,సిఐ లు న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS అన్నారు.కేసులు నమోదు అయి కోర్ట్ లలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ( సిఓడి ) కోర్ట్ డ్యూటీ అధికారులతో జిల్లా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ రోజు సమావేశామైయ్యారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ... నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక మరియు వైద్య అధారాలను సేకరించి వాటి సరైన పద్దతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్షు విధించడం జరుగుతుంది అని తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపోందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు.నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెల నుండి ఒక సంవత్సరం లోపైన శిక్షపడటం ద్వారా నేరస్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని. అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్థుడికి శిక్షను విధించడం ద్వారా నేరస్థులకు నేరాలు చేయాలంటే బయపడుతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోబాలకు, వత్తిడికి మరియు ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలని, అలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్ హెచ్ ఓ లకు గాని, పై అధికారులకు గాని తెలియజేయాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండ జాగ్రత్తపడాలని, ఏదైనా కేసు ట్రయల్స్ కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ -2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్ -2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విదంగా సాక్షుల మాండలిక భాష లోనే వ్రాసే టట్లు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీ నీ కోర్టు లో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిష్టర్ ను మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. కోర్ట్ కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలని కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని, ఎప్పటికప్పుడు సి సి నెంబర్ లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయి లు కోర్ట్ కు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సై లకు, ఇన్స్పెక్టర్ లకు తెలియజేయాలని, కోర్టు డ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు, SHO లు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే కోర్ట్ డ్యూటీ అధికారులు బాగా పని చేస్తే అవార్డులు రివార్డులు వస్తాయని, విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయని, కావున ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లా కు, పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, డీసీరబి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్.ఐ పవన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## రైతురుణమాఫీ గురించి బ్యాంకు మేనేజర్ తో వివరాలు సేకరణ

### -ఆలేరు ఏడిఏ బి వి రావు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు ఆలేరు ఏ డి ఏ బి వెంకటేశ్వరరావు ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించడం జరిగింది. ఏపీజీవీబీ బ్యాంకులో రైతు రుణమాఫీ విషయంపై బ్యాక్ మేనేజర్ సిహెచ్ ప్రశాంత్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**తరంగాలు/రాయపర్తి:** రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరాస్వామి తండ్రి బొమ్మెర బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం టిఆర్ఎస్ జిల్లా మండల నాయకులు వాయిదా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీామ్, బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ వ్యాప్తంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తేనిఖీలు

**-మైనర్,ర్యాష్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి**
**-విజబుల్ పోలీసింగ్ తో చట్టవ్యతిరేక కార్యకాలపాలకు అడ్డుకట్ట**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో రాత్రివేళలో గణనీయంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో పోలీసులు ముమ్మరంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఎక్కడికక్కడ పోలీసులు మోహరించి లారీ డ్రైవర్లు, బస్,కారు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ తనిఖీలలో మందుబాబులు కార్లు, ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడ్డ 55 మంది పై కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్,ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ప్రతిరోజు వాహనాల తనిఖీలో చేస్తూ..ర్యాష్, మైనర్ డ్రైవర్లను పట్టుకున్నట్లు తెలిపారు.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు.ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను, వాహనాల యజమానులను సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలపాలను అడ్డుకట్ట వేసేందుకు విజబుల్ పోలీసింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఆదేశించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# మత్తు పదార్థాల వినియోగంతో “భవిష్యత్తు అంధకారం”

**-స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దు**
**-మత్తు పదార్థాల వినియోగంతో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి**
**-ఎన్నో ఆశలతో మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రుల గురించి ఆలోచించండి**
**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులకు సూచించారు. గురువారం గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై జనగామ డివిజన్ పోలీసుల అధ్వర్యం లో జనగామలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి ముందుగా జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ మత్తు పదార్థల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని,కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని,ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్న త చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు.ప్రతి ఒక్కరు మీ తల్లి దండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పా టుఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని,ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని,ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగా న్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణావిక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473 కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు .పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతి రేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్రనాయక్ ,జనగామ ఎసిపి పార్థసారథి , ఘన్ పూర్ ఏసీపీ భీమ్ శర్మ నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, క్రీస్తుజ్యోతి ఇంజరింగ్ కళాశాల డైరెక్టర్ రెవరెండ్ విజయ పాల్ రెడ్డి, డా. సిద్దారెడ్డి,ఇన్స్ స్పెక్టర్లు రఘుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, సాయిరమణతో పాటు జనగామ డివిజన్ ఎస్ ఐ లు, కళాశాల అధ్యాపకులు,విధ్యార్థులు పాల్గోన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం

**-నేత రామా రాజేష్ ఖన్నా**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

వరంగల్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని నేత రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల 91 వేల 159 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో 52 శాతానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి అభివృద్ధికి 9వేల 200 వందల కోట్లు మాత్రమే కేటాయించడం బీసీలను నిరాశకు గురి చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ.25 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని విస్మరించడమేంటని ప్రశ్నించారు.గత ప్రభుత్వం బీసీలను వంచించినదనే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడం జరిగిందన్నారు. చేనేత, గీత, మత్స్య, విశ్వకర్మ, నాయీబ్రాహ్మణ, కుమ్మరి, రజక, గొర్రెల పెంపకం దారుల మొదలైన చేతికులవృత్తుల వారిని కూడా బడ్జెట్ కేటాయింపుల్లో నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి బీసీ సంక్షేమానికి రూ. 25 వేల కోట్లు కేటాయించాలని, చేతి వృత్తుల వారందరికీ పనులు కలిపించేందుకు వారి సంక్షేమానికి, అభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించాలని నేత రామా రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్.

# దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జిల్లా నాయకులు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రాష్ట్ర బడ్జెట్ లో హనుమకొండ జిల్లాకి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం రోజు హనుమకొండ అదాలత్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీజేపీ హనుమకొండ జిల్లా నాయకులు దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్.పి.జయంత్ లాల్ జిల్లా నాయకులు వలబోజు శ్రీనివాస్, గై సారంగపాణి, రవీందర్ రెడ్డి,అరణ్య రెడ్డి, శ్రీనివాస్,రాజ్ కుమార్,రాజు, శివ, డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, గంధసిరి శ్రీకాంత్, కల్లూరి కళ్యాణ్, రేణుకుంట్ల కళ్యాణ్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు పట్టించుకోని పాలకులు

**-యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్**



తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

గురువారం రోజు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మన ఊరు మనబడి పథకంతో నాణ్యమైన విద్యను,అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో నిధులు కేటాయించకపోవడం విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలే కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు కనీస వసతులైన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గ్రౌండ్,లైబ్రరీ క్రీడా సామాగ్రి స్కావెంజర్లు లేకుండా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులను ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వాలు గుర్తించాలని వారి చదువులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే ప్రభుత్వం దృష్టికి విద్యార్థుల పలు సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేష్ జిల్లా నాయకులు రాజేష్ మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారి.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 25.07.24 మధ్యాహ్నం 1:10 గంటలకు నీటి ప్రవాహం 48 అడుగుల స్థాయికి చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# చెట్టు కూలి వ్యక్తి మృతి

**-అక్కడికక్కడే జంగిర్ అనే వ్యక్తి మృతి**
**-ఏటూరునాగారం చిన్నబోయినపల్లిలో ఘటన**



తరంగాలు ప్రతినిధి/ఏటూరునాగారం:

చెట్టు కూలీ ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఏటూరునాగారం మండలం చిన్నపోయిన పల్లి గ్రామ శివారు 163వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన జాంగిర్ తన ద్విచక్ర వాహనంపై ఏటూరునాగారం వైపు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా భారీ వృక్షం తన మీద పడడంతో ఆక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు.ప్రధాన రహదారిపై ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోవడంతో జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించి, ఎస్సై తాజ్జుదిన్ దగ్గరుండి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# యాకూబ్ రెడ్డికి ఘనంగా సన్మానం




తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

ప్రాంతీయ పశువైద్య అధికారి యాకూబ్ రెడ్డి బదిలీపై మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట వెళుతున్న సందర్భంగా మండల పశు వైద్య అధికారి రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి హాజరై యాకూబ్ రెడ్డి కి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం మూగజీవాలకు సేవలందించి ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ పశుపోషణలో మెరుగైన సలహాలు ఇస్తూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మార్గం బిక్షపతి మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి, రైతులు పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్,భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి, రాజేశ్వరి,విజేందర్,ఐలయ్య, యాకేష్ కన్నా,రవి గోపాలమిత్ర సంపత్,రజిత 1962 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు రైతులు పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్,భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి, రాజేశ్వరి,విజేందర్,ఐలయ్య, యాకేష్ కన్నా,రవి గోపాలమిత్ర సంపత్,రజిత 1962 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**-నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తరంగాలు/కొడకండ్ల:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామీణ కార్యకర్తలు సన్నద్ధం కావాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పీటీసీ స్థానాలను అత్యధికంగా గెలుచుకుంటే మండల పరిషత్ అధ్యక్షులు గా, జిల్లా పరిషత్ చైర్మన్ లు గా పార్టీ కార్యకర్తలు పదవులు పొందే అవకాశం ఉందని అన్నారు. పార్టీ సానుభూతి ప్రభుత్వ అభివృద్ధి కార్యకర్తల గెలుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. పార్టీ లో కొత్త వారు పాత వారు అనేది ఏమి లేదని అందరు కాంగ్రెస్ కుటుంబమేనని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లో అభిమానాన్ని విశ్వాసాన్ని చూరగొనలాన్నారు. పార్టీ లోకి వచ్చే వారిని ప్రోత్సహించి చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు దారవత్ సురేష్ నాయక్,మండల ఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు రవీందర్ ,రాజేష్ నాయక్ ,పసునూరి మధు సుధన్, ధర్మరాపు బిక్షపతి, నసిర్, అబ్దుల్లా, శ్రీవర్థ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ఆనకట్ట పనులు వెంగంగా చేపట్టాలి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి : పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ లోనే రైతులకు సాగునీరు పంటలకు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలన్నారు తాత్కాలిక పనుల కోసం బండ్ ఫార్మేషన్, అప్రోచ్ కెనాల్ పనులు కోసం మూడున్నర కోట్ల తో ఎస్టిమేట్స్ సిద్ధం చేసిన ఇరిగేషన్ అధికారులు.పెద్దవాగు ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు కోసం నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన మంత్రి తుమ్మల ,నిధులు మంజూరు చేయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.అతి భారీ వర్షం వరదల తో పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట కు గండ్లు పడగా అర టీఎంసీ నీరు ఖాళీ అయింది.ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ ఆయకట్టు కింద పంటలు సాగు కోసం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేసారు.నిధులు మంజూరు చేయించే భాధ్యత నాది రైతులకు సాగు నీటి కష్టాలు రాకుండా చూడాలని కోరారు.పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం సాయం అందించడం లో వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు..


## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



కూకట్ పల్లి తరంగాలు

ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బస్తీలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి ముఖ్యంగా అమ్మవారి ఆలయాలు అన్ని భక్తులతో సందడిగా మారాయి కూకట్ ప ల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం మూసాపేటలోని పలు అమ్మవారి ఆలయాలను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు చున్ను పాషా తూము సంతోష్ నయీమ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి తరంగాలు

కూకట్ పల్లి మండలం పరిధిలోని కూకట్ పల్లి డివిజన్(పార్ట్), వివేకానంద నగర్,హైదర్ నగర్,ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 28 మంది లబ్ధిదారులకు 28,03,248/- ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నలబై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 28 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

**-వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్**




తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట: చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం వర్ధన్నపేట మండలం నీలగిరి స్వామి తండా శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని విశ్వనీయ సమాచారం మేరకు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు.ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 6వేల 190 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ దాడిలో ఎస్సై రాజు, హెడ్ కానిస్టేబుల్ రాములు,కానిస్టేబుల్ అశోక్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి

**-కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

సంక్షేమ హాస్టల్లో సమస్యల రాష్ట్రవ్యాప్త సర్వేలో భాగంగా గురువారం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా బృందం బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి సమస్యలను అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ 300 మంది విద్యార్థులు ఉన్న ఆశ్రమ పాఠశాలలో పడుకోవడానికి హాలు లేదు, డైనింగ్ హాల్ లేదు. పాఠశాల డార్మెటరీ, డైనింగ్ హాల్ అన్ని ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు. ఆ బిల్డింగుకు కిటికీలు లేకపోవడం వలన దోమలు విపరీతంగా పిల్లలను కుడుతూ ఇబ్బంది పెడుతున్నాయి. బాత్రూములకు డోర్లు లేవు, అపరిశుభ్రంగా ఉన్నాయి. బ్లీచింగ్, ఫినాయిల్ వంటి శానిటేషన్ వాడటం లేదు.పడుకోవడానికి పిల్లలకు స్థలం సరిపోవడం లేదు.వాటర్ ట్యాంకు సరిగా శుభ్రం చేయకపోవడం వలన నీరు పచ్చగా వస్తుంది.నీళ్ల చారు, నీళ్ల మజ్జిగ, సాంబారు, కూర నీళ్ల లాగా ఉంటుంది.కూర సరిపోకపోవడం వలన దానిలో సాంబారు,చారు కలుపుతున్నారు. వారానికి ఒకసారి మాత్రమే గుడ్డు పెడుతున్నారు.ఒకసారి మాత్రమే పల్లి పట్టి ఇస్తున్నారు.నీళ్ల చారు, అశుభ్రత వలన పిల్లలకు ఎలర్జీ వస్తుంది,పండ్లు ఇవ్వడం లేదు. కొత్త బియ్యం వండడం వలన అన్నం ముద్దలాగా, సరిగా ఉడికి ఉడకనట్లు ఉంటుంది.నీళ్ల ఫిల్టర్ ఉన్న అది ఫిల్టర్ కావడం లేదు.వర్షం పడినప్పుడు నీళ్లు నిలిచి దోమలకు ఆవాసంగా మారుతుంది. ప్రభుత్వం విద్యార్థుల మిను చార్జీలు 1500 నుండి 2500 పెంచాలని, పాకెట్ మనీ వెయ్యి రూపాయలు ఇవ్వాలని,ట్యూషన్స్ చెప్పించాలని. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు అన్ని రకాల మెటీరియల్స్,టూటర్స్ సౌకర్యం కల్పించాలని,సంక్షేమ హాస్టల్ లో అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ ,సతీష్, అనిల్, ఉపేందర్ పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన మేయర్

**-స్థానిక ఆలయాలను అందంగా ముస్తాబు చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నాము. మేయర్**



మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధమైన ఆషాడ బోనాల పండుగ సందర్భంగా గురువారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సొంత గ్రామం బాలాపూర్ లో బోనాల పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ బోనాల పండుగని పురస్కరించుకుని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అమ్మవార్లకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి మేయర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి అని ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడి రైతులందరు పాడి పంటలతో సంతోషంగా ఉండాలి అని ఆ అమ్మవారిని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



మోత్కూరు తరంగాలు

మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు వలమల్ల రవి, నరసింహ ల పెద్దమ్మ ఇటీవల చనిపోవడం జరిగింది. వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయంగా బిజెపి మోత్కూరు మండల అధ్యక్షుడు దీటి సందీప్ 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పోతారుబోయిన నరసిం, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ మహేష్ , బండారి నరేష్, వాటం మహేందర్, ఇట్టబోయిన వెంకటేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేయ మార్పిడి కోసం బాధితురాలికి రూ.38 వేల ఆర్థిక సహాయం అందజేసిన మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్



మోత్కూరు తరంగాలు

మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లోని అన్నెపువాడ కు చెందిన గంగాదేవి కృష్ణవేణి గత కొంతకాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతుండగా వైద్యులు కాలేయ మార్పిడి కి చికిత్స చేయాలని తెలపడంతో బాధితురాలు దాతలను ఆశ్రయించారు. మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతలు,సభ్యులు స్పందించి అందించిన రూ.38 వేల చెక్కును గురువారం బాధితురాలి అత్త చంద్రకళ కు సభ్యులు మొరిగాల శ్రీనివాస్, దంతురి కృష్ణ ల చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో వాట్సప్ గ్రూప్ జిల్లా లోనే ముందంజలో ఉందని ,వందలాది కుటుంబాలకు దాతల సహకారంతో ఆపద సమయాల్లో అందించడం అభినందనీయమని పలువురు గ్రూప్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు ధబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న,గుండగోని రామచంద్రు,చల్ల వెంకట్ రెడ్డి,కోమటి జనార్దన్, బొల్లెపల్లి శ్రావణ్ కుమార్,అవిశెట్టి స్వామి,బండారు ప్రసాద్,మురారిశెట్టి శ్రీధర్,మరిపడిగ సాయి,అన్నెపు సతీష్,నర్సింహా,లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన బండి రమేష్



కూకట్ పల్లి తరంగాలు

అన్ని దానాలలోకి విద్యాదానం గొప్పదని పేద విద్యార్థులకు అవసరమైన సహాయం చేయడం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, అన్నారు. కబీర్ నగర్ కు చెందిన రమేష్ అయ్యంగార్, శివ రామాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు షూస్ సాక్స్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆర్థిక కారణాలతో ఏ పేద విద్యార్థి చదువు మానకూడదు అన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు కార్యక్రమంలో నాయకులు తూము వేణు రాఘవేంద్ర సతీష్ గౌడ్ సుధాకర్ రెడ్డి బుచ్చన్న ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## సింగిల్ చార్జింగ్‌తో 460 కి.మీ.. బీఎండబ్ల్యూ సరికొత్త ఈవీ.. ధరెంతంటే?




జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ..పలు ఎలక్ట్రిక్ వాహనాలను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ ధర రూ.54.9 లక్షలు. ఈ కారు బ్యాటరీపై ఎనిమిదేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీ కల్పిస్తున్నది. ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ కారు కేవలం 8.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 462 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం 29 నిమిషాల్లో 80 శాతం వరకు బ్యాటరీ రీచార్జి కానున్నది. రెండు ఎయిర్‌బ్యాగ్‌లు, డైనమిక్ స్టేబిలిటీ కంట్రోల్, క్రాశ్ సెన్సార్, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, కార్నరింగ్ బ్రేక్ కంట్రోల్, రియర్ వ్యూ కెమెరా, ట్యూబ్‌లెస్ టైర్లు వంటి ఫీచర్‌తో రూపొందించింది. ఐదో జనరేషన్‌గా విడుదలైన ఈ కారు ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న డీలర్ల వద్ద బుకింగ్ చేసుకున్నవారికి సెప్టెంబర్ నుంచి డెలివరీ చేయనున్నట్లు తెలిపింది. దీంతోపాటు రూ.44.9 లక్షల ధర కలిగిన మినీ కూపర్ ఎస్ మాడల్‌ను కూడా విడుదల చేసింది.

### ప్రీమియం ఈ-స్కూటర్

దేశీయ మార్కెట్లోకి ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ సీఈ 04ని అందుబాటులోకి తీసుకొచ్చింది బీఎండబ్ల్యూ. ఈ స్కూటర్ ధర రూ.14.90 లక్షలు. కేవలం 2.6 సెకండ్లలో 50 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ స్కూటర్ గంటకు 120 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. దేశీయంగా తయారైన ఈ స్కూటర్ మెట్రోపాలిటన్ సిటీల్లో మాత్రమే విక్రయించనున్నది. బుకింగ్ చేసుకున్న వారికి సెప్టెంబర్ నుంచి డెలివరీ చేయనున్నది.

## ఈఎంఐలు కట్టడం లేదా? బ్యాంకులు ఏం చేస్తాయో తెలిస్తే షాక్ అవుతారు..

ఇటీవల కాలంలో పర్సనల్ లోన్లు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. బయట వ్యక్తుల వద్ద భారీ వడ్డీ రేట్లకు లోన్లు తీసుకునే కన్నా.. మూడో వ్యక్తి తెలియకుండా బ్యాంకులు, ఇతర ఫైనాన్సింగ్ సంస్థల ద్వారా పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు(పర్సనల్ లోన్లు) తీసుకునే వారు అధికమవుతున్నారు. ప్రతి నెల సులభ వాయిదాలలో(ఈఎంఐ)లు చెల్లిస్తూ.. ఇబ్బంది లేకుండా దానిని ముగించే వీలుండటంతో అందరూ వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో అనుకోని పరిస్థితుల్లో ఆ ఈఎంఐలు మీరు చెల్లించకలేక పోవచ్చు. మరి అలాంటి సందర్భాల్లో బ్యాంకర్లు ఏం చేస్తాయో తెలుసా? ఈ విషయాన్ని కూడా ప్రతి ఒక్క రుణగ్రహీతలు తెలుసుకోవాలి. లోన్ తీసుకునే ముందే తప్పనిసరిగా ఈ విషయంపై అవగాహన కలిగి ఉండటం అవసరం.




### పర్సనల్ లోన్ డిఫాల్ట్..

వ్యక్తిగత రుణం తీసుకున్న వ్యక్తి అనివార్య కారణాల వల్ల ఆ రుణాన్ని తిరిగి చెల్లించాల్సిన ఈఎంఐలు చెల్లించకపోతే దానిని బ్యాంకింగ్ పరిభాషలో డిఫాల్ట్ అని అంటారు. సాధారణంగా గోల్డ్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్ వంటి వాటిల్లో డిఫాల్ట్ అయితే బ్యాంకర్లకు తనఖాగా ఏదో ఒకటి ఉంటుంది కాబట్టి సులభంగా వాటిని జప్తు చేసుకొని వాటి రుణాన్ని క్లియర్ చేసుకుంటారు. మరి పర్సనల్ లోన్లలో తనఖాగా ఏమి ఉండదు. జప్తునకు అవకాశం ఉండదు. పర్సనల్ కేవలం వ్యక్తుల క్రెడిట్ స్కోర్ ఆధారంగానే మంజూరు చేస్తూ ఉంటారు. మరీ అలాంటి లోన్లలో డిఫాల్టు అయితే బ్యాంకర్లు ఏం చేస్తాయి? అందుకు న్యాయపరమైన ప్రాసెస్ ఉంటుంది. ఆ ప్రక్రియ గురించి తెలుసుకుందాం..

### బ్యాంకర్లు ఏం చేస్తారంటే..

వ్యక్తులు తీసుకున్న పర్సనల్ లోన్లు తిరిగి చెల్లించడంలో విఫలం అయితే బ్యాంక్లు ఆ వ్యక్తిని డిఫాల్ట్ గుర్తిస్తాయి. వరుసగా మూడు నెలలు(90 రోజులు) పాటు ఈఎంఐలు చెల్లించకపోతే బ్యాంకర్లు ఆ ఖాతాను నిరర్థక ఆస్తి(నాన్ పెర్ఫార్మింగ్ అసెట్-ఎన్పీఏ) పరిగణిస్తాయి. వెంటనే రుణ గ్రహీతకు ఓ నోటీసు పంపుతాయి. నోటీసు అందుకున్న మరో 60 రోజుల పాటు రుణ గ్రహీత స్పందన కోసం బ్యాంకర్లు ఎదురుచూస్తారు. ఈ లోపు బ్యాంక్ అధికారులను సంప్రదించి, రుణాన్ని తిరిగి చెల్లిస్తానని చెప్పడం ద్వారా ఇతర చర్యలు తీసుకోకుండా ఆపవచ్చు.

ఒకవేళ నోటీసు తీసుకున్న తర్వాత కూడా రుణ గ్రహీత స్పందిచకపోతే అతని పేరున ఉన్న ఎఫ్డీలు/సేవింగ్స్ ఖాతా నుంచి రికవరీ చేసుకునేందుకు బ్యాంకర్లకు అవకాశం ఉంటుంది.

అప్పటికీ రుణం క్లియర్ కాకపోతే బ్యాంకు అధికారులు చట్ట పరమైన చర్యలకు ఉపక్రమించవచ్చు. సివిల్ వ్యాజ్యాన్ని దాఖలు చేస్తారు. అప్పుడు కోర్టులు రుణాన్ని తిరిగి చెల్లించమని ఆదేశిస్తాయి. అప్పటికీ చెల్లించకపోతే రుణ గ్రహీత ఆస్తులను స్వాధీనం చేసుకోమని కోర్టులు ఆదేశించవచ్చు.

### డిఫాల్ట్ అయితే నష్టాలు ఇవి..

ఎవరైనా రుణాన్ని తీసుకొని తిరిగి చెల్లించడంలో విఫలం అయితే డిపాల్ట్ అవుతారు. అలా ఒక్కసారి డిఫాల్ట్ లిస్ట్ లో చేరితే భవిష్యత్తులో మీకు ఎలాంటి రుణాలు మంజూరు కావు. క్రెడిట్ స్కోర్ బాగా దెబ్బతింటుంది. ప్రతి ఈఎంఐ డిఫాల్ట్ కి 50 నుంచి 70 పాయింట్లు స్కోర్ తగ్గిపోతుంది. అదనపు జరిమానాలు, ఆలస్య రుసుములు విధిస్తారు

## భారత్ మార్కెట్లోకి మారుతి ఇగ్నిస్ రేడియన్స్.. బేస్ సిగ్మా కంటే ధర తక్కువ..

మారుతి సుజుకి తన పాపులర్ హ్యాచ్ బ్యాక్ మోడల్ కారు 'ఇగ్నిస్ .. రేడియన్స్ ఎడిషన్ కారును ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.5.49 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. బేస్ సెగ్మెంట్ ఇగ్నిస్ సిగ్మా మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ట్రిమ్ రూ.5.84 లక్షలు. కొత్త ఇగ్నిస్ రేడియన్స్ కారు ధర రూ.35 వేలు తక్కువ. సిగ్మాతోపాటు జెటా, ఆల్ఫా సహా అన్ని ట్రిమ్స్‌ల్లో ఇగ్నిస్ రేడియన్స్ ఎడిషన్ మార్కెట్లో అందుబాటులో ఉంటుంది. 2017లో తొలిసారి మార్కెట్లోకి వచ్చిన మారుతి సుజుకి ఇగ్నిస్ ఇప్పటి వరకూ సుమారు మూడు లక్షల యూనిట్ల కార్లు




విక్రయించింది. మారుతి సుజుకి తన నెక్సా నెట్‌వర్క్ ద్వారా మాత్రమే ఇగ్నిస్ కార్లు విక్రయిస్తుంది. మారుతి సుజుకి తన ఇగ్నిస్ కారులో పవర్ ట్రైన్ లేదా ఇతర ఫీచర్లు యధాతథంగా కొనసాగిస్తూ వచ్చింది. కొత్తగా రేడియన్స్ ఎడిషన్ కారులో యాక్సెసరీస్ జత చేసింది. సిగ్మా ట్రిమ్ ఆధారంగా రూపుదిద్దుకున్న మారుతి సుజుకి ఇగ్నిస్ రేడియన్స్ ఎడిషన్ కారుతోపాటు రూ.3650 విలువైన 15-అంగుళాల వీల్ కవర్స్, డోర్ విజర్, క్రోమ్ యాసెంట్స్ వంటి యాక్సెసరీస్ ఉంటాయి. ఇక జెటా, ఆల్ఫా వేరియంట్లలో రూ.9,500 విలువైన న్యూ సీట్ కవర్స్, బ్లాక్ కుషన్స్, డోర్ క్లాడింగ్, డోర్ విజర్ వంటి యాక్సెసరీస్ జత చేస్తారు. మారుతి సుజుకి ఇగ్నిస్ రేడియన్స్ ఎడిషన్ కారు 1.2 లీటర్ల 4-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తోంది.

## బిజీగా ఉన్నా.. నాకు మెసేజ్ చేశాడు!

బాగా ఆడావ్ అని.. సీనియర్ నుంచి ఓ మెసేజ్ వస్తే జూనియర్‌కు అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. గాల్లో తేలిపోతుంటాడు. అలాంటి ఆనందం, సంతోషమే తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి అనుభవించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నితీశ్.. ఐపీఎల్ 2024 ముగిసిన తర్వాత టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నుంచి ఓ మెసేజ్ వచ్చిందని గుర్తు చేసుకున్నాడు. తాను మెసేజ్ చూసి షాక్ అయ్యానని చెప్పాడు. గాయం నుంచి కోలుకుంటున్న తాను దులీప్ ట్రోఫీ కోసం సన్నద్ధమవుతున్నానని చెప్పాడు. 'ఐపీఎల్ 2024 ముగిసిన తర్వాత హార్దిక్ పాండ్యా నుంచి ఓ మెసేజ్ వచ్చింది. నేను షాక్ అయ్యాను. బాగా ఆడావ్ అని ప్రశంసించాడు. ఇదే ఇంటెంట్, ఎనర్జీతో ముందుకు కొనసాగాలని సూచించాడు. ఎప్పుడూ ఆటను గౌరవిస్తూ ఉండలన్నాడు. త్వరలోనే నాతో



మాట్లాడతానని మెసేజ్ చేశాడు. టీ20 ప్రపంచకప్ 2024 కోసం సన్నద్ధమవుతూ.. ఫుల్ బిజీగా ఉన్న తరుణంలో నాకు మెసేజ్ పంపడంతో ఆశ్చర్యమేసింది. ఆ మెసేజ్‌కు థాంక్యూ అని రిప్లై ఇచ్చా' అని నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. ఆల్‌రౌండర్‌గా ఎదిగేందుకు బెన్ స్టోక్స్, హార్దిక్ తనకు ఆదర్శమని చెప్పాడు. ఐపీఎల్ 2024లో నితీశ్ కుమార్ రెడ్డి రాణించిన విషయం తెలిసిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 21 ఏళ్ల నితీశ్ 11 ఇన్నింగ్స్‌లలో 303 రన్స్ చేశాడు. అంతేకాదు మూడు వికెట్స్ కూడా పడగొట్టాడు. ఐపీఎల్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయడంతో నితీశ్ రెడ్డికి భారత జట్టులో అవకాశం వచ్చింది. జింబాబ్వేతో ఐదు టీ20ల సిరీస్‌కు అతడు ఎంపికయ్యాడు. అయితే గాయం కారణంగా వైదొలగాల్సి వచ్చింది.

## పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుతం.. జ్యోతి పట్టుకుని వీధుల్లో నడిచిన పారాలింపిక్స్ కెవిన్ పియెట్


మరికొన్ని గంటల్లో పారిస్ లో ఒలింపిక్స్ సంబరాలు మొదలు కానున్నాయి. వేసవి ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకకు ముందు చాలా మంది ప్రసిద్ధ ఆటగాళ్లు ప్యారిస్ వీధుల్లో టార్చ్‌లతో పరుగెత్తడం కనిపించింది. ఆ ఆటగాళ్ళలో ఫ్రెంచ్ టెన్నిస్ స్టార్ కెవిన్ పియెట్ ఒకడు. అతను నడవలేడు. 10 ఏళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం తర్వాత ఈ ఫ్రెంచ్ టెన్నిస్ స్టార్ నడవగలిగే శక్తిని కోల్పోయాడు. అయినప్పటికీ.. కాళు పోయినంత మాత్రాన.. నడవ లేనంత మాత్రాన జీవితం అంతటితో ఆగిపోదు అంటూ పది మందికి ఉదాహరణగా నిలిచాడు ఫ్రెంచ్ టెన్నిస్ స్టార్. చేతిలో టార్చ్ పట్టుకుని పారిస్ వీధుల్లో పరుగులు తీస్తూ కనిపించాడు. నడవని వ్యక్తి పరుగులు తీయడం అనే అద్భుతం ఎలా జరిగింది అనేది ప్రశ్న. ప్రపంచం అభివృద్ధి చెందుతున్న కొద్దీ.. సాంకేతికంగా విభిన్న రీతిలో సామర్థ్యం పొందుతోంది. కెవిన్ పియెట్ కూడా ఒక టెక్నిక్ సహాయంతో పారిస్ ఒలింపిక్స్ టార్చ్



మార్చ్‌లో పాల్గొన్నాడు. ఒలింపిక్ టార్చ్‌తో పరుగెత్తడానికి.. అతను రోబోటిక్ ఎక్సోస్కెలిటన్‌ను ఉపయోగించాడు. కెవిన్ ఇంతకుముందు నుంచి కూడా ఈ పద్ధతిని ఉపయోగిస్తున్నాడు. కెవిన్ పియెట్ కూడా రోబోటిక్ ఎక్సోస్కెలిటన్ ద్వారా పారిస్ ఒలింపిక్స్ టార్చ్ రిలేలో పరుగెత్తడం ద్వారా చరిత్ర సృష్టించాడు. వాస్తవానికి, అతను ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరిగెత్తిన మొదటి అథ్లెట్ అయ్యాడు. కెవిన్ పియెట్ తన ఎక్సోస్కెలిటన్‌తో ఒలింపిక్ జ్యోతిని మోసుకెళ్లి చరిత్ర సృష్టించాడు/. ఫ్రెంచ్ పారాలింపిక్స్ టెన్నిస్ స్టార్ కెవిన్ పీట్ పారిస్‌లో చేసిన ఫీట్%ౌా% అతని ధైర్యం.. ఇతర దివ్యాంగులతో పాటు ఇతర పారా క్రీడాకారులకు ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఇప్పుడు, మరికొందరు దివ్యాంగ ఆటగాళు తదుపరి ఒలింపిక్స్‌లో టార్చ్ మార్చ్‌లో భాగం అయ్యే చాన్స్ ఉంది అందడంలో ఎటువంటి సందేహం లేదు.. ఆశ్చర్య పడాల్సిన అవసరం అసలే ఉండదు. రోబోటిక్ ఎక్సోస్కెలిటన్ వికలాంగులు లేదా వృద్ధులు నడవడానికి సహాయపడుతుంది. ఇది వైకల్యాన్ని పూర్తిగా తొలగించదు కానీ అది వారిని స్వావలంబనగా మారేలా చేస్తుంది. కెవిన్ పియెట్ కూడా రోబోటిక్ ఎక్సోస్కెలిటన్ సహాయంతో టార్చ్ రిలేలో ఇలాంటి స్వీయ-విశ్వాసాన్ని చూపించాడు.

# స్పోర్ట్స్

## బ్రియాన్ లారా క్షమాపణలు చెప్పాల్సిందే..



వెస్టిండీస్ మాజీ కెప్టెన్ బ్రియాన్ లారాకు సంబంధించి కొత్త వివాదం తెరపైకి వచ్చింది. ఇద్దరు మాజీ క్రికెటర్లు వివ్ రిచర్డ్స్, కార్ల్ హూపర్‌లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీంతో బ్రియాన్ లారాకు వ్యతిరేకంగా వివ్ రిచర్డ్స్ విమర్శలు గుప్పించారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి, బ్రియాన్ లారా తను రాసిన పుస్తకం 'లారా, ది ఇంగ్లాండ్ క్రానికల్స్'తో ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. ఈ పుస్తకంలో, అతను ఇద్దరు మాజీ వెస్టిండీస్ ఆటగాళ్ళు, వివ్ రిచర్డ్స్, కార్ల్ హూపర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. అయితే ఈ విషయం ఈ ఇద్దరు క్రికెటర్లకు అస్సలు నచ్చలేదు. బ్రియాన్ లారా తన పుస్తకంలో కార్ల్ హూపర్‌పై వివ్ రిచర్డ్స్ చాలా దూకుడుగా ప్రవర్తించాడని, అతనిని వేధించేవాడని ఆరోపించారు. ఇది కాకుండా, రిచర్డ్స్ తనను 3 వారాలకు ఒకసారి వేధించేవాడని లారా తెలిపాడు. ఈ మేరకు లారా తన పుస్తకంలో రాసుకొచ్చాడు. వివ్ రిచర్డ్స్ ప్రతి మూడు వారాలకు నన్ను ఏడిపించేవాడు. ప్రతి వారం కార్ల్ హాపర్‌ని ఏడిపించేవాడు. వివ్ రిచర్డ్స్ స్వరం చాలా భయానకంగా ఉంటుంది. మీరు మానసికంగా దృఢంగా లేకుంటే, మీరు దానిని మీరే తీసుకోలేరు. అది నాపై ఎప్పుడూ ప్రభావం చూపనప్పటికీ. నేను ఈ విషయాన్ని స్వాగతించాను. కానీ, కార్ల్ హాప్పర్ మాత్రం వివ్ రిచర్డ్స్‌కు దూరంగా ఉన్నాడు వివ్ రిచర్డ్స్ ఈ ఆరోపణలతో లారాపై కోపంగా ఉన్నారు. వెంటనే తన ప్రకటనపై క్షమాపణ చెప్పాలని బ్రియాన్ లారాను కోరాడు. కార్ల్ హాప్పర్ పట్ల సర్ వివియన్ రిచర్డ్స్ దూకుడుగా ప్రవర్తించాడని చెప్పడం పచ్చి అబద్ధం. ఈ ప్రకటనలు వివ్ రిచర్డ్స్‌ను నేరస్థుడిగా చూపిస్తున్నాయి. బ్రియాన్ లారా ఈ వాదన పూర్తిగా నిరాధారమైనది. అతని ప్రకటనతో ఇద్దరం తీవ్రంగా గాయపడ్డాం. బ్రియాన్ లారా తన ప్రకటనలను బహిరంగంగా ఉపసంహరించుకోవాలని, హృదయపూర్వకంగా క్షమాపణ చెప్పాలని మా డిమాండ్ చేశారు



# ఆకాశ్ పూరీ పేరు ఎందుకు మార్చుకున్నాడు?

పూరి జగన్నాథ్ తనయుడు ఆకాశ్ పూరి తన పేరును ఆకాశ్ జగన్నాథ్‌గా మార్చుకున్నారు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తన ఇన్‌స్టా పోస్ట్‌లో ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ టాపిక్ వైరల్ అవుతుంది. తండ్రి పేరులోని పూరీని యాడ్ చేసుకుని గతంలో తన పేరును ఆకాశ్‌పూరీగా వుంది. అయితే తాజాగా పూరి ప్లేస్‌లో జగన్నాథ్ యాడ్ అయ్యింది.తమిళ్ స్టార్ హీరో సూర్య కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఏంఎస్ ధోని కూడా సూర్యకు పెద్ద అభిమాని. తెలుగులోనూ సూర్యకు మంచి క్రేజ్ ఉంది. ఆయన నటించిన సినిమాలు తెలుగులోనూ విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. రెగ్యులర్ కథలు కాకుండా సూర్య చాలా డిఫరెంట్ స్టోరీస్ తో సినిమాలు చేస్తుంటారు. అలాగే ఎన్నో ప్రయోగాత్మక సినిమాలు కూడా చేశారు సూర్య. గజినీ సినిమాతో తెలుగులో ఫ్యాన్ బేస్ ను క్రియేట్ చేసుకున్న సూర్య. సింగం సిరీస్ తో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. అలాగే ఆయన నటించిన జై భీమ్, ఆకాశం నీ హద్దురా సినిమాలు ప్రేక్షకుల మనసులను హత్తుకున్నాయి. సూర్య గ్రేట్ యాక్టర్ అని పెద్ద పెద్ద స్టార్సే ఒప్పుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఓ హీరోయిన్ సూర్య ను చూడటానికి భయపడ్డాను అని చెప్పి షాక్ ఇచ్చింది.



# అల్లు అర్జున్ తొలిజీతం ఎంతో తెలుసా?

సినిమాల్లోకి రాకముందు ప్రతి హీరో ఆర్టిస్ట్ ఎదో ఒక రంగంలో స్థిరపడటానికి ప్రయత్నిస్తుంటారు. సినిమాల మీద ప్రేమ వున్న అవకాశం కోసం వేచిచూస్తుంటారు. ఇందుకు మన స్టార్ హీరోలు కూడా మినహాయింపు కాదు. స్వర్గీయ పద్మశ్రీ అల్లు రామలింగయ్య మనవడిగా, మెగా నిర్మాత అల్లు అరవింద్ తనయుడిగా, మెగాస్టార్‌కు అల్లుడిగా అందరికి సుపరిచితుడు యువ కథనాయకుడు అల్లు అర్జున్. గంగోత్రి సినిమాతో హీరోగా ప్రయాణం ప్రారంభించి పుష్పతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగాడు ఈ అల్లు నట వారసుడు. సినిమా సినిమాకు తన రేంజ్‌ను పెంచుకుంటూ పుష్ప-2 చిత్రంతో 1000 కోట్ల బిజినెస్ చేసిన సినిమా హీరోలా అందర్ని ఆశ్చర్చపరిచేలా తన నట ప్రస్థానం కొనసాగిస్తున్నాడు. అంతేకాదు 80 ఏళ్ల తెలుగు సినీ పరిశ్రమలో ఏ హీరో సాధించని ఉత్తమనటుడిగా కేంద్ర ప్రభుత్వ జాతీయ అవార్డును కూడా సాధించిన ఘనత అల్లు అర్జున్‌దే. అయితే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పాపులరైన హీరో అల్లు అర్జున్ తొలి సంపాదన ఎంత వుంటుంది. ఎంత తీసుకున్నారు అని తెలుసుకోవాలని ఎవరికైనా వుంటుంది. అయితే అల్లు అర్జున్ తన తొలి సంపాదన గురించి ఓ మీడియాకు ఇచ్చిన ముఖాముఖిలో తెలియజేశారు. నేను ఇంటర్మిడియట్‌కు వచ్చే సరికి దేశంలో కంప్యూటర్ క్రేజ్ నడుస్తుంది. అప్పుడు నాకు కూడా కంప్యూటర్‌తో సంబంధం వున్నా ఎదైనా కోర్సు నేర్చుకోవాలని వుండేది. అందుకే చదువుకుంటూనే యానిమేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో జాయిన్ అయ్యి నేర్చుకున్నాను. ఇంటర్ పూర్తిచేసుకునేసరికి యానిమేషన్‌పై కొంత అవగాహన వచ్చింది. అప్పుడు వున్నా అవగాహనతోనే హైదరాబాద్‌లోని ఓ యానిమేషన్ సంస్థలో ఆర్నెలు ట్రైనీగా చేరాను. అప్పుడు నా జీతం 3500 రూపాయాలు. అదే నా తొలి సంపాదన. అప్పుడు నాకు ఎంతో ఆనందం వేసింది. ఇక్కడే నాకు దర్శకుడు మారుతితో కూడా పరిచయమైంది. ఈ సమయంలోనే ఇక సినిమాలో ఆసక్తితో కొన్నాళ్లనే ఆ జాబ్ మానేశాను అంటూ చెప్పుకొచ్చారు అల్లు అర్జున్.

# మళ్లీ అమ్మ కాబోతున్న బాపు బొమ్మ..

## బేబీ బంప్ ఫొటోస్ షేర్ చేసిన హీరోయిన్ ప్రణీత

టాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ ప్రణీత సుభాష్ గుడ్ న్యూస్ చెప్పింది. 'బాపు బొమ్మ' గా తెలుగు ఆడియెన్స్ హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఈ కన్నడ ముద్దుగుమ్మ రెండో సారి అమ్మ గా ప్రమోషన్ పొందనుంది. ఈ శుభవార్తను ఆమె సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. తన బేబీ బంప్ ఫొటోలు ఇన్ స్టా గ్రామ్ లో పోస్ట్ చేసిన ప్రణీత.. 'రౌండ్ 2 ఇక నుంచి ప్యాంట్‌లు సరిపోవు' అంటూ చమత్కారంగా తన సంతోషాన్ని షేర్ చేసుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ప్రణీతకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రణీత సుభాష్ 2021 మే 30వ తేదీన వివాహం చేసుకుంది.. బెంగళూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నితిన్ రాజుతో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టింది. కోవిడ్ కారణంగా అప్పట్లో ఈ పెళ్లి చాలా సింపుల్‌గా జరిగింది. ప్రణీత- నితిన్ రాజు దంపతులకు2022లో మొదటి బిడ్డ జన్మనిచ్చింది. ఆ ఆ పాపకు అర్నా అని పేరు పెట్టారు. ఇప్పుడు ప్రణీత మరో బిడ్డకు జన్మనివ్వనుంది.






# నారా రోహిత్ సుందరకాండ

నారా రోహిత్ హీరోగా వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో 'సుందరకాండ' చిత్రం తెరకెక్కుతుంది. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపోల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి ఈ ఫన్ ఫిల్డ్ రోమ్-కామ్‌ను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నారా రోహిత్. అయన నటిస్తున్న 20వ చిత్రమిది. నేడు నారా రోహిత్‌కి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో రోహిత్ ఇన్నోసెంట్ లుక్స్‌లో కూల్ డ్రెస్‌లో క్లాసీ, ఛార్మింగ్ గా కనిపించారు. చక్కని ప్రేమకథతో ఈ చిత్రం రూపొందుతుందని మేకర్స్ తెలిపారు. త్వరలో టీజర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. నారా రోహిత్ సరసన విర్తి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.




# పుష్ప-2 ఆలస్యం అయినా ..

## అంచనాలు మించుతుంది

### -నటుడు అల్లు శిరీష్ ఆసక్తికర కామెంట్స్

పుష్ప-2 ఆసల్యం అయినా ప్రేక్షకుల అంచనాలను మాత్రం అందుకుంటుందని అల్లు శిరీష్ కామెంట్ చేశారు. తన సోదరుడు, నటుడు అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న 'పుష్ప 2' పై నటుడు అల్లు శిరీష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పుష్ప 2' విడుదల ఆలస్యం కానుందంటూ జరుగుతోన్న ప్రచారంపై 'బడ్డీ' ప్రమోషన్స్‌లో స్పందించారు. సినిమా ఎప్పుడు వచ్చినా అభిమానుల అంచనాలను తప్పకుండా అందుకుంటుందన్నారు. 'పుష్ప 2'పై మీ ఉత్సాహాన్ని ఇలాగే కొనసాగించండి. డిసెంబర్ 6వ తేదీ లేదా ఎప్పుడు వచ్చినా ఆ సినిమా తప్పకుండా మీ అంచనాలు అందుకుంటుంది. ఇది మా అన్నయ్య సినిమా అని నేను ఈ విషయాన్ని చెప్పడం లేదు. సుకుమార్ చాలా అద్భుతంగా దీనిని చెక్కుతున్నారని ఫిల్మ్‌నగర్‌లో మాట్లాడుకుంటుంటే అది నావరకూ వచ్చింది. దానినే మీతో పంచుకుంటున్నా' అంటూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా మూవీ 'పుష్ప ది రైజ్'. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఇది తెరకెక్కింది. సుకుమార్ దర్శకుడు. రష్మిక కథానాయిక. దీనికి కొనసాగింపుగా 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**